# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం 19 అక్టోబర్ 2023 పేజీలు : 6






## ఇవిఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్



3



# ప్లాస్టిక్... భూతం!

## ప్లాస్టిక్ నిషేధం ఏదీ..?

- ప్లాస్టిక్ నిషేధం ఒట్టి మాటేనా?
- ప్లాస్టిక్ నిషేధం అంటూ పబ్లిసిటీ..
- ఆచరణలో మాత్రం శూన్యం
- అమలు కాని ప్రభుత్వ ఆదేశాలు





పర్యావరణానికి ప్లాస్టిక్ పెనుభూతంగా మారింది. ప్లాస్టిక్ కవర్లు మొదలు వాటితో చేసిన వస్తువుల విక్రయం, వినియోగానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరి జీవితంలో ప్లాస్టిక్ భాగమైపోయింది. దీంతో జనరోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పుగా మారింది. పాలు, కూరగాయలు, టీ, టిఫిన్, భోజనం.. ఏది తేవాలన్న ప్లాస్టిక్ కవర్లు కావాల్సిందే. ప్లాస్టిక్ లేనిదే ఏ సరుకు తెచ్చుకోలేని పరిస్థితి. ప్లాస్టిక్‌పై నిషేధం విధించినా.. అవగాహన కల్పించినా ఫలితం శూన్యం. గ్రామాల నుంచి నగరాల వరకు అంతా ప్లాస్టిక్ మయం. ఇబ్బడి ముబ్బడిగా వాడడం.. తర్వాత ఎక్కడ పడితే అక్కడ పడేయడం. చెత్తకుండి, నాలాలు సైతం పాలిథీన్ కవర్లతో నిండిపోతున్నాయి. ఫలితంగా ప్రజారోగ్యానికి, పర్యావరణానికి ప్రమాదకరంగా మారుతున్నాయి.

రాము, ప్రజా ప్రశ్న ప్రత్యేక ప్రతినిధి

వివరాలు 2 లో

3

## రాష్ట్ర అభివృద్ధి ... జగనన్నతోనే సాధ్యం

- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన
- వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



# సర్కారీ జాగా.. వేశాడు పాగా!

- అక్రమార్కుల కబంధ హస్తాలలో ప్రభుత్వ భూమి..
- నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు
- ఆక్రమణలతో ప్రభుత్వ భూములు మాయం
- లక్షలు రూపాయల విలువ చేసే ప్రభుత్వభూముల ఆక్రమణ

3





సగుటూరులో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు

# ప్లాస్టిక్ భూతం



**రాము ప్రజా ప్రశ్న ప్రత్యేక ప్రతినిధి (ఓజిలి) :**

ప్లాస్టిక్‌ను తగలబెడితే దాని నుంచి వెలువడే టాక్సిన్స్ యమ డేంజర్. ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపిస్తుంది. వాటిని పశువులు తినడం వల్ల వాటికి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఆ పాలు కలుషితమౌతాయి. పాలిథీన్ కవర్లు భూమిలో కలిసి పోవడానికి కొన్ని లక్షల సంత్సరాలు పడుతుంది. దాని వినియోగంతో కొని తెచ్చుకునే ప్రమాదం మరొకటి ఉంది. అదే భయంకరమైన కేన్సర్. అతిగా ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు తప్పదని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పిల్లల్లో ఎదుగుదల, జ్ఞాపక శక్తి హరించుకపోవడంతో పాటు కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందంటున్నారు. నిషేధం విధిస్తున్నామని, ప్లాస్టిక్ వాడినా, విక్రయించిన చర్యలు తప్పవని తరచూ అధికారులు చెప్పే మాట. అది మాటే. తర్వాత షరా మామూలే. ప్రత్యామ్నాయంగా కాగితపు కవర్లు, వెదురు బుట్టలు, బట్ట సంచుల వంటి ప్రకృతి సహజమైన వాటినే వాడడం మంచిది. ఓజిలి మండలం లో ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించినా ఆ ఆంక్షలు మాత్రం ఓజిలి మండలం లో ఎక్కడా అమలు కావడం లేదు. కేంద్రప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని విధించి నెలలు గడుస్తున్నా ఇంకా బహిరంగ మార్కెట్లో ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, ఇతర ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగంలో ఉన్న దుష్ప్రలితాలపై వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహించడం విమర్శలకు దారి తీస్తుంది. ముఖ్యంగా దుకాణాదారులతో సమావేశాలు నిర్వహించకపోవడంతో ప్లాస్టిక్ వినియోగం యధావిధిగా కొనసాగుతూనే ఉంది.పర్యావరణ పరిరక్షణలో కీలకమైన ప్లాస్టిక్ నిషేధంపై సమిష్టిగా అవగాహన కల్పించాల్సిన బాధ్యతను అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు బహిరంగ మార్కెట్లో ఎప్పటిలాగానే విచ్చలవిడిగా సాగుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలం వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధ అమలు బాధ్యతలను పంచాయతీలకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలిచ్చినప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు.అక్కడక్కడ అనధికారికంగా కాసుల దందా చేస్తున్నారన్న ఆరోపణలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.ముఖ్యంగా చిరు వ్యాపారులపై అధికారులు జులుం ప్రదర్శిస్తూ ఫైన్‌లు వేయడం చర్చకు దారి తీస్తుంది. ఇదే సమయంలో పెద్దపెద్ద వ్యాపారుల నుంచి మామూళ్లు తీసుకుంటూ అక్కడక్కడ మాత్రమే కేసులు పెట్టడం కూడా విమర్శలకు దారి తీస్తోంది.

## పల్లెల్లో కానరాని నిషేధం

ఇదిలా ఉంటే ప్లాస్టిక్ నిషేధం పల్లెల్లో ఎక్కడా కానరాని పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో తనిఖీలు ఏమాత్రం లేకపోవడంతో నిషేధం అమలు కావడం లేదు. పల్లెల్లో నిషేధ బాధ్యతలను పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం అప్పగించినా వారు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదు. దీంతో ప్లాస్టిక్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. చిన్న బడ్డీ కొట్ల మొదలు కిరాణా షాపులు, మాంసం విక్రయ కేంద్రాల్లో ప్రభుత్వం నిషేధించిన క్యారీబ్యాగ్‌ల వినియోగం పెద్దఎత్తున సాగుతోంది.

## తయారీ సంస్థలపై చర్యలు శూన్యం

ప్లాస్టిక్ కవర్ల నిషేధ ఉత్తర్వులను అమలు చేయాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. అసలు ప్లాస్టిక్ ఉత్పత్తులు తయారు చేసే సంస్థల్లో సక్రమంగా తనిఖీలు నిర్వహించకపోవడంతో క్యారీబ్యాగ్‌లు, ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులు మార్కెట్లో విచ్చలవిడిగా చెలామణి అవుతున్నాయి. బహిరంగ మార్కెట్లో షాపులకు కవర్లను విక్రయదారులు భారీగా తరలిస్తున్నా అధికారులు మాత్రం అటువైపుగా ఏమాత్రం దృష్టి సారించడం లేదు. దీంతో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు గతంలో మాదిరిగానే విచ్చలవిడిగా విక్రయాలుకొనసాగుతున్న పరిస్థితి కనిపిస్తుంది.

# వేముగుంటపాళెంలో.. గ్రామసభ



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మండలంలోని వేముగుంటపాళెం గ్రామంలో బుధవారం సర్పంచ్ జలదంకి హరిష్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. నాయుడుపేట మండలంలో నూతనంగా ఏర్పాటైన వేముగుంటపాలెం పంచాయితీ ప్రగతి పదంలో పయనిస్తుంది. స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సహకారంతో సర్పంచ్ జలదంకి హరిష్మ విజయ బాబు రెడ్డి దంపతులు వేమగుంటపా లెం పంచాయతీ లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నా రు.పంచాయతీ పరిధిలోని వేముగుంటపాలెం,కాలువగట్టు, మడఫలం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు పంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు,జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించించారు.అలాగే సంక్షేమ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే, వారిని వెంటనే గుర్తించి, వారికి సంక్షేమ ఫలాలు అందించేలా కృషి చేయాలని అధికారులకు సర్పంచ్ హరిష్మ సూచించా రు.హర్ ఘర్ జల్ ఉత్సవ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి నీటి కొళాయి ల ఏర్పాటును సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. అనంతరం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీపథకంలో నూతన జాబ్ కార్డ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మాజీ నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ కామిరెడ్డి రాజారెడ్డి,మస్తాన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ ప్రవ్లలిక ,సచివాలయం సిబ్బంది , తదితరుల పాల్గొన్నారు.

# సీఎం జగన్ గ్రామ స్వరాజ్యం సాధ్యం

- బాబా సాహెబ్ ఆశయాలకు అనుగుణంగా జగనన్నపాలన
- విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక, ఆర్థికాభివృద్ధికి చేస్తున్న సేవలు ఎనలేనివి
- ఇదే విషయం ప్రజలకు చెబుదాం
- 2024 ఎన్నికల్లో వైసీపీ విజయం తథ్యం.
- మరోసారిఎమ్మెల్యేగా సంజీవయ్య గెలుపొందడం తథ్యం
- సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జగనన్న ద్వారానే సుపరిపాలన సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందనిజగనన్న పాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగనన్నని రానున్న ఎన్నికల్లో మరోసారి వైసీపీ విజయం సాధిస్తుందని సీఎంగా జగనన్నే వస్తారని, ఎమ్మెల్యేగా సంజీవయ్య మరోసారి వస్తారని సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్నతోనే సంక్షే మం, అభివృద్ధి సాధ్యమని, 2024 ఎన్నికల్లో కూడా వైసిపి విజయం సాధించి జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి అయితే సంక్షేమం ఇలాగే కొనసాగుతుందని ప్రజలే చాటి చెప్పాలని ఆయన అన్నారు.మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్మోహన్ రెడ్డితో , ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తోనే సాధ్యమైం దీని ఆయన తెలిపారు. ఓజిలి మండలం అభివృద్ధి పథంలో పరుగులు వేస్తుందని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే సంజీవయ్య పాలన ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వాళ్లని రానున్న ఎన్నికల్లో వైకాపా విజయం తథ్యమని తెలిపారు.

# పార్టీ విజయానికి కృషి చేయాలి జగన్‌ను సీఎంగా చూడాలి





## ఎమ్మెల్యే వరప్రసాద్ రావు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేసి వైయస్ జగన్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు కార్యకర్తలు, పార్టీ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక డి ఆర్ డబ్ల్యు కళాశాలలో వై నీడ్ జగన్ అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో పార్టీ నాయకులు, జే సి ఎస్ కన్వీనర్లు కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన పేదలందరికీ కుల,మతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి ఫలాలను అందిస్తున్నారన్నారు. 2024 లో జరిగే ఎన్నికల్లో వైసిపి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు పార్టీ కార్యకర్తలు,నాయుకులు,జే సి ఎస్ కన్వీనర్లు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, వైసిపి సీఈసీ సభ్యులు యల్లసిరి గోపాల్ రెడ్డి,గూడూరు ఏ ఎంసి చైర్ పర్సన్, యమునమ్మ, జెడ్పీటీసి మన్నెం శ్రీనివాసులు, నాయుకులు, మహేంద్ర యాదవ్, యారం మంజుల, జెసిఎస్ కన్వీనర్లు రాఘవరెడ్డి, శ్రీహరి, మనోజ్ రెడ్డి, కొట్టు అశోక్, నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న గురువారం 19 అక్టోబరు 2023

## 4వ విడత జగనన్న చేదోడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

- జిల్లాలో 10177 మందికి రూ.10.177 కోట్లు లబ్ధి
- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జగనన్న చేదోడు 4 విడత ఆర్థిక లబ్ధి విడుదల చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 19న ఉదయం కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు నుండి కంప్యూటరు బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రత్యక్ష ప్రసారం వీక్షించే ఏర్పాటు తో నిర్వహించే జిల్లా స్థాయి కార్యక్రమానికి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, లబ్ధిదారులు పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలో షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అర్హులైన వృత్తిదారులకు జగనన్న చేదోడు పథకం క్రింద ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక లబ్ధి చేకూరనుందని, జిల్లాకు సంబంధించి 10,177 మందికి రూ.10.177 కోట్లు లబ్ధి చేకూరనుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## ఈవీఎంల లెఫ్ఎల్సీ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలు మేరకు బి యు, సియులు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరుగుతున్న కార్యక్రమం బెల్ ఇంజనీర్లు అప్రమత్తతో పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. బుధవారం రేణిగుంట వద్ద వేర్ హౌసింగ్ కార్పోరేషన్ లో వున్న ఇవిఎం ల గోడౌన్ లో ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనులు చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్.ఎల్.సి. ద్వారా ఇవిఎం ల అనుసంధానం కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవుతున్నారని వారి సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. ఎఫ్.ఎల్.సి. ప్రక్రియకు బెల్ ఇంజనీర్లును కేటాయించిన మేరకు ఓటింగ్ యంత్రాల అనుసంధానం జరగాలని అన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది, అధికారులు తప్పక హాజరు కావాలని ఎఫ్ ఎల్ సి ప్రక్రియ జరిగే హాల్ నందు ఎవరికి మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని జాగ్రత్తగా ప్రక్రియ పూరిచేయాల్సి ఉంటుందని ఆదేశించారు.కలెక్టర్ పర్యటనలో ఇ ఎం ల నోడల్ అధికారి కోదండరామి రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ.ఎన్.సి. చిరంజీవి, తెలుగుదేశం మనోహరాచారి జిల్లాలోని ఇడిటిలు , విధులు కేటాయించిన సిబ్బంది పాల్గొన్నారు.

## కారు ఆపితే కోటి రూపాయలే..

**తెలంగాణ, ప్రజాప్రశ్న :** తెలంగాణ దంగల్‌లో కోట్లకు కోట్లు బౌండరీ దాటుతున్నాయి. ఫస్ట్ వీక్‌లోనే క్యాష్ బట్వాడ సెంచరీని దాటింది. తెలంగాణ వ్యాప్తంగా తనిఖీల్లో 130 కోట్ల నగలు, నగదును సీజ్ చేశారు పోలీసులు. గుట్టలుగుట్టలుగా పట్టుబడుతున్న డబ్బును చూసి అధికారులు సైతం అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు దాగిన బ్లాక్ మనీ సొమ్ము.. ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయ్. చెక్ పోస్టుల వద్ద నోట్ల కట్టలు గుట్టలుగా బయటకొస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ దంగల్‌లో మనీ, మందు పంపిణీపై ఈసీ నిఘా పెంచింది. ఈసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరమయ్యాయి. టచ్ చేస్తే క్యాష్ కోట్లలో పట్టుబడుతోంది. నగదుతో పాటు ఈసారి నగలు జిగేల్మన్నాయి. మియాపూర్‌లో ఓ కారులో 17 కేజీల బంగారం..17కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇక కవాడీగూడలో 2 కోట్ల 9 లక్షల క్యాష్ పట్టుపడింది. తనిఖీల్లో క్యాష్ కన్నా గోల్డ్ ఎక్కువగా తళుక్కుమంటోంది. ఇప్పటి వరకు దాదాపు 56 కోట్ల నగదు పట్టుపడింది. అందుకు దీటుగా దగ్గర దగ్గర 39కోట్ల విలువైన నగలను సోదాల్లో సీజ్ చేశారు అధికారులు. పట్టుబడిన బంగారం జువెలర్స్ షాప్‌లకు సంబంధించిందని గుర్తించారు. ఐతే రశీదులు,సరైన వివరాలు చెప్పకపోవడంతో పట్టుబడిన బంగారు నగల్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వుందని తెలిసినా కూడా లెక్కా పత్రాల్లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు, నగదు బట్వాడా చేయడం సరికాదన్నారు. సరైన వివరాలు చెప్పకపోవడం వల్లే ఆ సొత్తును సీజ్ చేయాల్సి వచ్చిందన్నారు పోలీసులు. ఇప్పటి వరకు తనిఖీల్లో 130 కోట్ల విలువైన నగలు, నగదు స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించారు పోలీసులు. 72 కేజీల బంగారం..422 కిలోల వెండితో పాటు ఖరీదైన 42 డైమండ్లను స్వాధీనం చేసుకున్నారు. క్యాష్, గోల్డ్‌తో పాటు 2 కోట్ల 60 లక్షల విలువ చేసే మద్యాన్ని కూడా చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వారంలోనే 100 కోట్లకు పైగా సొత్తు దొరకడం తీవ్ర కలకాలంరేపుతుంది .

# వీపీఆర్‌కు ఓటమి తప్పదు



- రాజకీయాలు హుందాతనంగా చేయాలి
- వైసీపీకి ఓటు వేస్తే .. మన భవిష్యత్తు అంధకారం
- జనసేన జిల్లా అధ్యక్షుడు మనక్రాంత్ రెడ్డి
- వినోద్ రెడ్డి వ్యవహార శైలిపై జిల్లా నాయకత్వం ధ్వజం

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** రెండు రోజుల క్రితం జనసేన నేత కేతం రెడ్డి వినోద్ రెడ్డి వైసీపీలో చేరికతో వైసీపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓటమి తప్పదని, నెల్లూరులో రాజకీయాలు హుందాతనంగా చేయాలని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించుకోవడమే అందరి లక్ష్యం అన్నారు. జనసేన, టీడీపీ కలయికకు ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. వైసీపీ విముక్తి ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పవన్ కళ్యాణ్ నిలబడి పోరాడుతూనే ఉంటారన్నారు. ఆయన నిజాయితీ గురించి ప్రజలందరికీ తెలుసు అన్నారు. వినోద్ రెడ్డికి స్క్రిప్ట్ ఇచ్చి మాట్లాడించడం సిగ్గుచేటు అన్నారు. ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యేలు పార్టీ నుంచి బయటకు వెళ్లడం జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జనసేన పార్టీలో ఎలాంటి పదవులు లేకుండా ఉన్న వ్యక్తిని వైసీపీలోకి తీసుకోవడాన్ని నెల్లూరు ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. వీపీఆర్ లాంటి పెద్ద వ్యక్తి కూడా ఇలాంటి వాళ్ళ చేత ప్రెస్ మీట్ లు పెట్టించటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. వైసీపీ వారు వ్యక్తిగత విమర్శలు చేస్తామంటే తాము కూడా రెడీగానే ఉన్నామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడుతూనే ఉంటామన్నారు. వైసీపీ నేతలు తమపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తే తాము తిప్పుకొట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైసీపీ నుంచి ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీ నుంచి బయటికి వచ్చేసారంటే జిల్లాలో పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఎన్ని డబ్బులు ఉన్నా ప్రజా వ్యతిరేకతతో ఓడిపోవాల్సిందే అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతంగా కరెంటు బిల్లులు పెంచేసారని, చీప్ లిక్కర్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఉద్యోగస్తులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి దాపొదించింది అన్నారు. సంక్షేమ పథకాలు అని చెప్పి పై జేబులో 1000 రూపాయలు పెట్టి కింద జేబులో నుంచి 1000 రూపాయలు లాక్కుంటున్న చరిత్ర ఈ వైసీపీ ప్రభుత్వానిదన్నారు.. కష్టాలు, కన్నీళ్లు తప్ప ఈ ప్రభుత్వంలో ఏమి లేవన్నారు. వైసీపీకి ఓటు వేస్తే మన భవిష్యత్తును మనం నాశనం చేసుకున్నట్లేనని ఎద్దేవా చేశారు. జనసేన జిల్లా నాయకత్వం అంతా ఏకతాటిపైకి వచ్చి కేతం రెడ్డి వ్యవహార శైలిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ నలిశెట్టి శ్రీధర్, కావలి నియోజకవర్గం ఇంచార్జ్ అలహరి సుధాకర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్, నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్, కోవూరు సమన్వయకర్త శ్రీహరి రెడ్డి , రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ , జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారీ జాగా.. వేశాడు పాగా



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం లోని సగుటూరు గ్రామంలో భూ ఆక్రమణ దారుల ఆగడాలు రోజురోజుకీ మితిమీరి పోతున్నాయి.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి.ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు చదును చేయడం, ఆక్రమించడం పరిపాటైంది. ఎలాగైనా ఆక్రమించి సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఎంతకైనా బరితెగిస్తున్నారు. తిరుపతి జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి ఓజిలి మండలం సగుటూరు ఈప్రాంతంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటారు. అయితే కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించేస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారులకు ఆనవాయితీగా మారింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు బడాబాబుల కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు అటువైపు చర్యలు తీసుకోకపోవడం వెనక పలు విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారుల అండ ,పాలకుల దండ ఉంటే చాలు ఆక్రమణకు కాదేది అనర్హం అన్నట్లుగా ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. ప్రభుత్వ భూములు ప్రస్తుతం కోట్ల రూపాయల విలువలకు పడగెత్తుతున్నాయి. గతంలో రెవెన్యూ కార్యాలయంలో ఒప్పంద ప్రతిపాదనలపై విధులు నిర్వహించిన ఓ ప్రబుద్ధుడు , ఉన్నతాధికారి, సిబ్బంది మాయాజాలానికి మండలంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. మండల కార్యాలయంలో జరిగిన మాయాజాలానికి ప్రభుత్వ భూములకు నకిలీ పాస్ పుస్తకాలు, పట్టాలు చేయడం ఒక్క వంతు అయితే . డబ్బులు వసూలు చేయడం మరొక ఎత్తు వీరికి మరో కొంతమంది వ్యక్తులను తోడుచేసుకుని నకిలీ పాస్ పుస్తకాలకు సంబంధించి డబ్బులు వసూలు చేసేవారని సమాచారం. మండలంలోని చాలాచోట్ల నకిలీ పాస్ పుస్తకాలు ద్వారా సష్టించిన ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారు. ఈ తంతు అంతా మండల ప్రజలకు విధాతమే కానీ వాటిపై ఇప్పటికీ కూడా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు కూడా లేకపోవడం విడ్డూరం. మండలంలో కొన్ని వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా కోరల్లో చిక్కుకుంది. ప్రజలు వీటిపై ప్రశ్నించినప్పుడు అధికారులు తూతూమంత్రంగా బోర్డులు పెట్టి మళ్లీ తొలగించడం ఆనవాయితీగా మారిపోయింది. ఫిర్యాదు చేసిన ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టి మళ్లీ ఎందుకు తొలగిస్తున్నారో ప్రజలకు అర్థం కాక ప్రశ్నార్థకంగా మారింది. చేతులు తడిపితే చాలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న కబ్జాదారులకు పరోక్షంగా విఅర్ఓ లు సహాయ సహకారాలు అందిస్తున్నారని మండల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.గతంలో కూడా ఇలాగే ఓజిలి మండలంలో ఓ తాహసిల్దారు అధికారిణి ఎన్నో భూకుంభకోణాల్లో చిక్కుకున్న దాఖలాలు కూడా ఉన్నాయి.వీటిపై అప్పట్లో మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

### నిద్రపోతున్న ఉన్నతాధికారులు...

ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున కబ్జా అయిన విషయం తెలిసినా కూడా రెవెన్యూ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలు సార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన కూడా పట్టించుకోకుండా ఏదో ఒకటి చెప్పి దాటవేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అన్ని తెలిసినా ఉన్నత అధికారులు స్పందించకపోవడంపై జనం మండిపడుతున్నారు.డం లేదంటే ఆంతర్యం ఏమిటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా నుండి విముక్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానిక ప్రజలకు కోరుకుంటున్నారు.

ప్రజాప్రశ్న
గురువారం 19 అక్టోబరు 2023

# రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం





**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకను గోవర్ధన్ రెడ్డి అన్నారు.సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, కసుమూరు గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసి, సచివాలయంలో ప్రజల నుండి విజ్ఞప్తులు వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్వీకరించారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వలీ బాబా దర్గాలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామన్న మంత్రి కాకాణి.

## కసుమూరులో ఒక కోటి 63 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వలీ బాబా దర్గాలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేశామని మంత్రి కాకాని తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, కసుమూరు గ్రామంలో ఒక కోటి 63 లక్షల రూపాయల విలువైన సీసీ రోడ్లు, డ్రైన్లు, కసుమూరు దర్గా కొండపైనున్న మస్తాన్ వలీ బాబా పాదాల చెంత భక్తుల వసతి సముదాయాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూగతంలో కేవలం శంకుస్థాపనలు మాత్రమే చేసి, పనులు పూర్తి చేయడం విస్మరించారని, తమ ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఒక్క కసుమూరులోనే ఇప్పటివరకు 8 కోట్ల 80 లక్షల రూపాయల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు మంజూరు చేశామని, పెద్ద ఎత్తున ఇంటి నిర్మాణాలు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు.దేశ విదేశాల నుంచి కసుమూరు దర్గాకు విచ్చేసే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కసుమూరు కొండపై మస్తాన్ వలీ స్వామి పవిత్ర పాదాలు గల ప్రదేశానికి విచ్చేసే భక్తుల విశ్రాంతి కోసం 8 గదులు, 20 స్నానపు గదులను 30 లక్షల రూపాయలతో నిర్మించి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ బోర్డు ద్వారా దర్గా అభివృద్ధి పనులకు కోటి రూపాయిలను ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. రానున్న రోజుల్లో దర్గాలో భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు అడిగిన సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలను పూర్తిస్థాయిలో నిర్మించి ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిపై మస్తాన్ వలి స్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు సామాజిక న్యాయం జగనన్నతోనే



## • తిరుపతి ఎంపీ గురుమూర్తి

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ బస్సు యాత్ర జరగనున్న నేపథ్యంలో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకి సంబందించిన సన్నాహాక సమావేశం బుధవారం నెల్లూరు కస్తూరిభా పాఠశాల ఆవరణంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దళితులందరూ ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని అందుకు కారణం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా రాజకీయ పదవులలో ప్రాధాన్యం లాంటి ఎన్నో మేళ్లను పొందడమే కారణమని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి లాంటి ఎన్నో కార్యక్రమాలు నేడు కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అమలవుతున్నాయని ఇవి ఇలాగే కొనసాగాలి అంటే మరో సారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేసారు. దళితులకి సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమని బస్సు యాత్ర ద్వారా మనకు జరిగిన మేళ్ళన్ని ప్రజలకి వివరించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అందరం కలిసికట్టుగా పని చేయవలసిన సమయం ఆసన్నమైనదని సభా వేదికగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, వెలగపల్లి వరప్రసాద రావు, ఎమ్మెల్సీ మేరుగ మురళి, బల్లి కళ్యాణ్, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ, షెడ్యూల్ కులాల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# అల్-అహ్లీ.. ఆసుపత్రి పేలుడు

▸▸ 500 మంది మృతి.. ఆసుపత్రి పేలుడుకు కారణం

**ఇజ్రాయేల్ ప్రజాప్రశ్న :** ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో పాలస్తీనా గజగజ వణికిపోతోంది. గాజా నగరం శవాలదిబ్బగా మారిపోతోంది. నగరం లోని మార్చురీలు నిండిపోయాయి. హమాస్‌ను తుదముట్టించే వరకు దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రకటించింది. తాజాగా ఆస్పత్రిలో పేలిన ఘటనలో 500 మందికిపై మృత్యవాత పడ్డారు. అయితే ఈ ఘటనతో తమకు ఎలాంటి సబంధం లేదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) కీలక ప్రకటన చేసింది. ఆసుపత్రి పేలుడుకు ఇస్లామిక్ జిహాద్ కారణమని ఐడీఎఫ్ చెబుతోంది. ఈ పేలుడులో ఇజ్రాయెల్ సైన్యానికి ఎలాంటి ప్రమేయం లేదని ప్రకటించింది.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా గాజాలోని ఓ ఆసుపత్రిపై ఉగ్రవాదులు రాకెట్లు ప్రయోగించారని ఎక్స్ వేదికగా తెలిపారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (%×ఐఖీ%) ప్రతినిధి గాజాలోని ఒక ఆసుపత్రిపై దాడిపై %=ూ.ఐ.వీ. ×ఐఖీ% ఆపరేషనల్ సిస్టమ్స్ విశ్లేషణ గాజాలోకి ఉగ్రవాదులు రాకెట్లను కారణం అని డేనియల్ హగారి తెలిపారు. అతను అక్కడ అల్-అహ్లీ హాస్పిటల్ మీదుగా వెళుతున్నారు. దాడి జరిగిన సమయంలో సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు.

## మా పిల్లలను చంపినవారే ఇప్పుడు..

ఈ దాడి ఘటనను ప్రపంచం మొత్తం తెలుసుకోవాలని సూచించారు నెతన్యాహు. గాజాలోని అనాగరిక ఉగ్రవాదులు గాజాలోని ఆసుపత్రిపై దాడి చేశారు. దాడిలో ఐడిఎఫ్‌పై కారణం కాదని నెతన్యాహు ట్విట్టర్‌లో మరొక పోస్ట్‌లో పేర్కొన్నారు. మా పిల్లలను కిరాతకంగా చంపిన వారే.. వారి పిల్లలను కూడా చంపేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అల్-అహ్లీ అల్-అరబీ ఆసుపత్రిలో జరిగిన పేలుడులో 300 మందికి పైగా మరణించారని గాజా సివిల్ డిఫెన్స్ చీఫ్ అల్-జజీరా టెలివిజన్‌లో తెలిపారు. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అందించిన సమాచారం ప్రకారం కనీసం 500 మరణించాని తెలిపింది.

## ఆసుపత్రిపై దాడి..

ఇజ్రయెల్ ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం, గాజాలోని ఆసుపత్రి పై దాడి చేసిన రాకెట్ ప్రయోగంను ఇస్లామిక్ జిహాద్ కారణమని ఇంటెలి జెన్స్ తెలిపింది. గాజాలోని ఆసుపత్రిలో అమాయక ప్రజలను చంపిన ఇస్లామిక్ జిహాద్ బాధ్యత అని వెల్లడించింది. స్థానిక సమయం మంగళ వారం రాత్రి సమయంలో గాజాలోని ఒక ఆసుపత్రిలో పేలుడు సంభవిం చింది. వందలాది మంది మృత్యువాత పడ్డారు.. ఈ ఘటన జరిగిన తరువాత ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఇందుకు కారణం కాదని.. ఈ పేలుడు వెనుక హమాస్ తీవ్రవాదులు ఉన్నారని తెలిపారు. ఈ రాకెట్లను పేల్చుతున్న దృశ్యాలను ఆయన పోస్ట్ చేశారు.



ప్రజాప్రశ్న గురువారం 19 అక్టోబరు 2023

# అమాయక గిరిజనులమని కోట ఎంపీడీఓ మోసగించారు

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి మొరపెట్టుకున్న ▸ శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ వాసులు
- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని కలిసిన ▸ కోట మాజీ ఎంపీపీ వినోద్ కుమార్ రెడ్డి
- కోట సర్పంచ్ వెంకటరమణమ్మ, కోఆప్షన్ మెంబరు మొయిన్
- కోటలోని సమాజ వికాస భవనం అన్యాక్రాంతంపై ఎమ్మెల్యే ప్రసన్నకు గిరిజనుల మొర
- భవనం అన్నివిధాలా వినియోగంలో ఉన్నా.. -మరమ్మత్తుల నెపంతో బలవంతంగా ఉన్నపలంగా ఖాళీ చేయించారు
- రెండు నెలల్లో మాకే అప్పగిస్తామని మభ్యపెట్టి.. ప్రైవేట్ మహిళా బ్యాంకుకు ధారాధత్తం చేస్తున్నారు
- 30 ఏళ్లుగా.. ఈ భవనాన్ని ఆటవిడుపు, కుట్టుశిక్షణ, ఇతర సమావేశాల కోసం వినియోగించుకుంటున్నాం
- ఉన్నపలంగా, బలవంతంగా ఖాళీ చేయించి ఎంపీడీఓ గిరిజనేతరులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు
- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- తిరుపతి జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి
- గిరిజనులకే చెందేలా ఆదేశాలు జారీ చేయాలని లేఖలో వినతి
- ప్రైవేట్ బ్యాంకుకు గిరిజన సమాజ వికాస భవనం ఎలా ఇస్తారు..? ▸ గిరిజన సంఘాల సూటి ప్రశ్న.
- సమాజ వికాస భవనాన్ని ప్రైవేట్ బ్యాంకుకు ధారదత్తం చేస్తుంటే చూస్తూ ఊరుకోం..! ఉద్యమిస్తాం..!

కోట ప్రతినిధి( ప్రశ్న న్యూస్) : అయ్యా..! ప్రసన్నయ్యా..! మీ తండ్రి, మహనీయులు దివంగత ప్రజానేత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు మా






గిరిజనుల కోసం ఆరు ఎకరాలు విరాళంగా ఇచ్చి కాలనీ నిర్మించి ఇళ్ళు కట్టించారని, అంతేకాకుండా మా కాలనీ వాసుల ఆటవిడుపు కోసం సమాజ వికాస భవనం నిర్మించి ఇచ్చారని అన్నారు. ముప్పై ఏళ్లుగా ఈ భవనాన్ని వినియోగించుకుంటున్న నేపథ్యంలో కోట ఎంపీడీఓ మారెళ్ల భవాని మా కాలనీలోని గిరిజన సమాజ వికాస భవనాన్ని ప్రైవేట్ మహిళా బ్యాంకుకు అప్పనంగా ధారాధత్తం చేసేందుకు సిద్ధమయ్యారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి కోటలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ వాసులు కన్నీళ్లతో మొరపెట్టుకున్నారు. మా నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని కోట ఎంపీడీఓ ఆసరాగా తీసుకొని కాలనీ లోని చిన్నా పెద్దా ఆట విడుపు కోసం మా వినియోగించుకుంటున్న భవనాన్ని ప్రైవేట్ బ్యాంకుకు కేటాయించకుండా చూడాలని కోరారు.కాలనీలోని వికాస భవనంలో కాలనీకి చెందిన ఎంతోమంది మహిళలు కుట్టుశిక్షణకు, చిన్నా పెద్దా చెస్ క్యారంబోర్డు, ఇతరత్రా ఆటలు ఆడుకుంటూ మానసిక ఉల్లాసంతో గడుపుతున్నామని ఇలా ముప్పై ఏళ్లుగా వినియోగించుకుంటున్నామని అన్నారు. గిరిజనుల కోసం ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ, సబ్సిడీ రుణాల గురించి అవగాహనా కల్పించేందుకు సైతం ఈ భవనం ఎంతో ఉపయోగకరమని అన్నారు. కాగా, ఇటీవల కోట ఎంపీడీఓ ఈ భవనాన్ని తన ఆధీనంలోకి తీసుకుని మరమ్మత్తులు చేసి ఇస్తామని తమకు చెప్పారని అన్నారు. మరమ్మత్తులు పూర్తయిన పిదప భవనం ప్రైవేట్ బ్యాంకు యాజమాన్యానికి అప్పగించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిసి క్షోభకు గురయ్యామని వాపోయారు.ఇలా, కోట ఎంపీడీఓ భవాని తమను మభ్యపెట్టి మోసగించిందని, జరిగిందంతా పూసగుచ్చినట్టు ఎమ్మెల్యే ప్రసన్నకు వివరించి ఆవేదన వ్యక్తం చేసారు. కాలనీకి చెందిన ప్రజాప్రతినిధులు, గిరిజనుల సంతకాలతో కూడిన లేఖను ఎమ్మెల్యే ప్రసన్నకు అందజేశారు.ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి సదరు లేఖను క్షుణ్ణంగా చదివి వారు చెప్పిందంతా విన్నారు. కోట ఎంపీడీఓ ధోరణిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమాజ వికాసం భవనం యధావిధిగా కాలనీ గిరిజనులకు వినయోగించుకునేలా వారికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డికి లేఖ రాసారు. లేఖలో శ్రీలక్ష్మమ్మ కాలనీ గిరిజనులకు ఆరు ఎకరాలు విరాళంగా ఇచ్చి కాలనీ నిర్మించిన నేపథ్యాన్ని, సమాజవికాస భవనం గిరిజనులకు కేటాయించిన ఉద్దేశ్యాన్ని లేఖలో వివరించారు. అక్టోబర్ 20 వ తేదీన ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేసారని, సమాజ వికాస భవనం ఉద్దేశ్యం నీరుగారకుండా గిరిజనులకే అప్పజెప్పేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని కలిసిన వారిలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, కోట సర్పంచ్ ఇండ్ల వెంకట రమణమ్మ, కోట మండల కో ఆప్షన్ మెంబరు షేక్ మొయిన్ బాషా, షేక్ జాకీర్ తదితరులు ఉన్నారు.కాగా, కోట ఎంపీడీఓ భవాని వైఖరిపై కోట మండల ప్రజలు, గిరిజన సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయకులైన గిరిజనులను మోసం చేయడం తగునా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఓ ప్రైవేట్ మహిళా బ్యాంక్ కు వికాస భవనాన్ని అప్పగించడంలో ఎంపీడీఓ ఎందుకు ఇంతలా ఆసక్తి కనబరుస్తున్నారో అర్ధం కావడం, లేదని.. కోట శ్రీలక్ష్మమ్మ కాలనీ గిరిజనులకు ఆ సమాజ వికాస భవనం అప్పజెప్పని ఎడల స్థానిక గిరిజనులతో కలిసి ఉద్యమిస్తామని వారు హెచ్చరిస్తున్నారు.



